ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 02.05.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళలో దేశంలోనే మొట్టమొదటి సెమీ ఆటోమేటెడ్ పోర్ట్ విజింజం అంతర్జాతీయ ఓడరేవును జాతికి అంకితం చేస్తారు. ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో 58 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. వేవ్స్ సదస్సులో భాగంగా భారత్ – తొలిసారిగా ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ మీడియా చర్చను నిర్వహిస్తుంది.
3. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నమోదైన రికార్డు స్థాయి GST వసూళ్లు, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి నిదర్శనమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 100 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ను ఓడించింది.

----------------------------

**REV. PM - KERALA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళలో దేశంలోనే మొట్టమొదటి సెమీ ఆటోమేటెడ్ పోర్ట్ విజింజం అంతర్జాతీయ ఓడరేవును జాతికి అంకితం చేస్తారు. తిరువనంతపురంలోని విజింజం పోర్టును ప్రారంభించడం భారత ఓడరేవు చరిత్రలో ఒక ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది. ప్రధానమంత్రి ఓడరేవు నియంత్రణ వ్యవస్థలను పరిశీలిస్తారు. విజింజం పోర్టు మొదటి దశ నిర్మాణంలో ప్రధాన భాగం 2024 డిసెంబర్ లో పూర్తయింది. ఈ ప్రాజెక్టు దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత చివరకు సాకారం అవుతోంది. ఈ కార్యక్రమానికి కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, రాష్ట్ర మంత్రులు ఇతర ఉన్నతాధికారులు హాజరవుతారు.

**NSD**

---

**REV. PM - ANDHRA PRADESH**

ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో 58 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు శంకుస్థాపన చేసి, కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ప్రభుత్వ నిబద్ధత మేరకు మోద ఆ రాష్ట్రంలో 7 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. 6 జాతీయ రహదారుల ప్రాజెక్టులు, ఒక రైల్వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. రాజధాని అమరావతిలో 11 వేల 240 కోట్ల రూపాయలకు పైగా విలువైన శాసనసభ, హైకోర్టు, సచివాలయం, ఇతర పరిపాలనా భవనాలకు కూడా ప్రధానమంత్రి

శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి అమరావతి నుండి వర్చువల్ గా - నాగాయలంకలో క్షిపణి పరీక్షా శ్రేణి, విశాఖపట్నంలోని PM ఏక్తా మాల్‌కు కూడా శంకుస్థాపన చేస్తారని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

-------------------------------------

**INDIA - WAVES SUMMIT**

WAVES సదస్సులో భాగంగా భారత్ – తొలిసారిగా ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ మీడియా చర్చను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం ప్రపంచ మీడియా వినోద రంగంతో - దేశానికి ఉన్న అనుసంధానాన్ని సూచిస్తుంది. నిన్న ప్రారంభమైన నాలుగు రోజుల వేవ్స్ సదస్సును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ....

**---------- బైట్ నరేంద్ర మోదీ -------------**

విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారంతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ మీడియా చర్చను నిర్వహిస్తోంది. ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికాతో సహా 60 కి పైగా దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు. అంతర్జాతీయ సహకారాన్ని, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం సామర్థ్య నిర్మాణానికి మార్గాలను అన్వేషించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

**NSD**

-------------------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**SITHARAMAN - GST**

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో నమోదైన GST వసూళ్లు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రస్ఫుటంగా తెలియజేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఏప్రిల్ నెలలో స్థూల GST వసూళ్లు 2.36 లక్షల కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి, ఇది గత ఏడాది ఏప్రిల్ నెలలో నమోదైన 2.10 లక్షల కోట్ల రూపాయల స్థూల వసూళ్ల కంటే 12.6 శాతం అధికం. ఏప్రిల్ 2025లో నికర GST వసూళ్లు 2.09 లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి, ఇది గత ఏడాది ఏప్రిల్ లో నమోదైన 1.92 లక్షల కోట్ల రూపాయల నికర వసూళ్లతో పోలిస్తే 9.1 శాతం అదికం. భారతదేశ GST విధానంలో భాగస్వాములుగా ఉన్న అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, GST అధికారుల అంకితభావ కృషిని సీతారామన్ ప్రశంసించారు. ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువగా, నిబంధనలకు అనుగుణంగా ఉండటం వల్ల జీఎస్టీ వసూళ్లు పెరిగాయని భావిస్తున్నారు.

**NSD**

-----------------------------------

**EC INITIATIVES:**

కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి కీలక చర్యను ప్రకటించింది. జనన, మరణాల రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం

చేయనున్నారు. భారత రిజిస్ట్రార్ జనరల్ నుంచి డిజిటల్ రూపంలో సమాచారాన్ని ఎన్నికల సంఘం సేకరిస్తుంది. ఓటర్ల జాబితాలలో ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, ఓటర్ల సమగ్ర సమాచారాన్ని పొందుపరచడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయి.

**NSD**

-----------------------------------

**IMD-WEATHER**

వచ్చే 24 గంటల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, ఉత్తర కర్ణాటక, విదర్భ, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. సౌరాష్ట్ర, కచ్, పశ్చిమ రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులు వీస్తాయని కాడా ఆ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 100 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ను ఓడించింది. ముంబై ఇండియన్స్ నిర్దేశించిన 218 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్

నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లకు 217 పరుగులు చేసింది. ముంబై ఇండియన్స్ తరఫున ర్యాన్ రికెల్టన్ 61 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున మహీష్ తీక్షణ, రియాన్ పరాగ్ చెరో వికెట్ తీసుకున్నారు.

కాగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------------------

**FOOD PDS-SECRETARY**

ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రభుత్వం 256 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను సేకరించిందని ఆహార, ప్రజా పంపిణీ శాఖ-DFPD కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చోప్రా... ఈ ఏడాది చివరి నాటికి 312 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. రైతులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సకాలంలో తూకం వేయడం, కనీస మద్దతు ధరకు 48 గంటల్లోపు చెల్లింపు వంటి పూర్తి సౌకర్యాన్ని పొందుతున్నందున, ఇప్పుడు గోధుమల సేకరణ సులభతరం అవుతుందని అన్నారు. షుగర్ కంట్రోల్ ఆర్డర్ 2025 గురించి మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వం చక్కెర మిల్లుల నుండి మాన్యువల్‌గా డేటాను పొందేదని, కానీ ఇప్పుడు ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సిస్టమ్ ERP ద్వారా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర సాఫ్ట్ వేర్ ను రూపొందించిందని సంజీవ్ చోప్రా అన్నారు.

**NSD**

-----------------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------------

**SHUKLA::ANJALI MP-I 02.05.2025**
**REV. PM - KERALA**

Prime Minister Narendra Modi will dedicate the Vizhinjam International Deepwater Multipurpose Seaport, India's first semi-automated port, to the nation in Kerala today. Commissioning of Vizhinjam port in Thiruvananthapuram which is the country's first deepwater container transhipment port, will mark a major event in Indian port history, placing Kerala in the global maritime map. More from our correspondent:

**[V/C - MAYUSHA]**

***The official commissioning of Vizhinjam Port in Thiruvananthapuram will take place this morning. The Prime Minister will visit the port's operations building and inspect the control systems .The port is being developed under a Public-Private Partnership model.The major part of the phase one construction of the Vizhinjam port was completed in December,2024 .The Vizhinjam port which is the dream project of Kerala, is finally becoming a reality after a long wait of nearly three decades. The ceremony will be attended by Kerala Governor Rajendra Vishwanath Arlekar, Chief Minister Pinarayi Vijayan, Union Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal, State Ministers and other higher officials. Mayusha for***

**SHUKLA::ANJALI MP-I 02.05.2025**
**REV. PM - ANDHRA PRADESH**

Prime Minister will inaugurate, lay the foundation stone and dedicate to the nation multiple development projects worth over 58,000 crore rupees in Amaravati, Andhra Pradesh this evening. The Prime Minister will also flag-off the construction of core capital facilities in Amaravathi, the

green field capital city of Andhra Pradesh. More on this from our correspondent:

**[V/C - SAI SISTLA]**

***In line with government's commitment to ensure world-class infrastructure and connectivity across the country, Prime Minister Narendra Modi will inaugurate 7 National Highway projects and lay the foundation stone of 6 National Highway projects and one Railway project in Andhra Pradesh. Prime Minister will also lay the foundation stone for the Legislative Assembly, High Court, Secretariat and other administrative buildings worth over Rs 11,240 crore in Amaravati, the green field capital of Andhra Pradesh. On this occasion, the Prime Minister will also lay the foundation stone of Missile Test Range at Nagayalanka and PM Ekta Mall at Visakhapatnam through virtual mode from Amaravati. Sai Sistla for Akashvani News, Vijayawada.***

**SAI SISTLA/MAIL/VIJAYWADA/0545**

**SHUKLA MP-I 02.05.2025**
**SITHARAMAN - GST**

Union Finance Minister Nirmala Sitharaman has said that the record GST collection in April showcases the resilience of Indian economy and effectiveness of cooperative federalism. Gross GST collections for April stood at 2.36 lakh crore rupees, marking a 12.6 per cent increase over the gross collection of 2.10 lakh crore rupees in April 2024. Net GST collections for April 2025 reached 2.09 lakh crore rupees, reflecting a 9.1 per cent growth compared to the net collection of 1.92 lakh crore rupees in April 2024. In a social media post, Ms Sitharaman expressed deepest gratitude to the taxpayers whose contributions and faith in the GST architecture drive the nation's progress. She said, their contributions reflect a shared commitment to building a Viksit Bharat. Ms Sitharaman also highlighted the dedicated efforts of Finance Ministers of all states and state GST authorities, who remain equal partners in India's GST framework. The Finance Minister also acknowledged the efforts of the field formations of the Central Board of Indirect Taxes and Customs (CBIC) for their sincere efforts. The increase in GST collections was driven by the higher level of economic activity and better compliance.

**IANS/0450**

**IPL CRICKET**

In IPL T20 Cricket, Mumbai Indians defeated Rajasthan Royals by 100 runs at Sawai Mansingh Stadium in Jaipur last night. Chasing a target of 218 runs set by Mumbai Indians, Rajasthan Royals were all out for 117 in 16.1 overs. For Rajasthan Royals, Jofra Archer was the highest scorer with 30 runs. For Mumbai Indians, Trent Boult and Karn Sharma scalped 3 wickets each.

Earlier, Rajasthan Royals won the toss and opted to bowl. After being invited to bat first, Mumbai Indians made 217 for two in the stipulated 20 overs. Ryan Rickelton was the top scorer for Mumbai Indians who made 61 runs. For Rajsthan Royals, Maheesh Theekshana and Riyan Parag took one wicket each. Ryan Rickelton was declared Player of the match.

Today, Gujarat Titans will take on Sunrisers Hyderabad at Narendra Modi Stadium, Ahmedabad. The match will begin at 7:30 PM.

**CB/CRICBUZZ/0400**

**SHUKLA** **MP-I**

**02.05.2025**

**INDIA - WAVES SUMMIT**

India is set to host the Global Media Dialogue for the first time as part of WAVES Summit at Jio World Convention Centre in Mumbai today. The event marks a significant milestone in the country's engagement with the global media and entertainment landscape. The four-day summit which began yesterday was inaugurated by Prime Minister Narendra Modi.

The Global Media Dialogue is being organized by the Ministry of Information and Broadcasting, with support from the Ministry of External Affairs. Over 60 countries are expected to participate in the event, with delegations from across Asia, Europe, Africa, and the Americas. The Dialogue aims to encourage international collaboration, promote best practices, and explore avenues for policy alignment, talent exchange, and capacity building in the global media space.

Now we go over live to our correspondent Adarsh, covering the WAVES summit.

**CB/DIPENDRA/ADARSH/0335**